# ఆడంబరానికి పోతే....

* శ్రీ పి. వి. రత్నం *

నేను కాలేజీలో చదువుతుండగనే మా నాన్నగారు నాకు వివాహం చేశారు. మొదట్లో నాకు అంగీకారం లేక పోయినా "బలవంత బ్రాహ్మణార్థం" అన్నట్లు చేసివేశారు. దసరా శెలవులకు యింటికి తిరిగివచ్చి మళ్లీ కాలేజీ ముఖం చూడలేదు. ఇది ఏమిటని ప్రశ్నిస్తే అత్తవారింటికి అదృశ్యమై పోయేవాడ్ని. మావాళ్లంతా ముక్కుమీద వ్రేలు వేసుకొని నన్ను విచిత్రంగా చూడ్డం మొదలు పెట్టారు. "వివాహం విద్యా నాశనం" యన్న సామెత నావిషయంలో సరి పడింది. మానాన్నగారు "లలాట రేఖ నపునః ప్రయాతి" యనుకొని బెంగతో దివంగతులయ్యారు. ఆశా సౌధాలు అమాంతంగా కూలిపోయాయి. మా అమ్మగారు కూడా ఆయన సాన్నిధ్యానికే జేరుకున్నారు.

ఒంటరిగాణ్ణి. ఎంతో విచారించా. బంధువులు, దూషించారు. తల్లిదండ్రుల హృదయాల్లో కార్చిచ్చుర గొల్పి వారి నాశనానికి కారకుడనయ్యా. కాలచక్రం గిర్రున తిరిగి పోతోంది. మామగారి పుణ్యమా అంటూ ఉద్యోగం స్వీకరించా. గుంటూరులో ఒక టుబాకో కంపెనీలో గుమాస్తా గిరి. ప్రవేశించిన ఒక నెలలోనే పాట్లు తెలిసి వచ్చాయి. నేను కాలేజీలో నెలకు ఖర్చుపెట్టిన దానికంటె ఇది కొంచెం ఎక్కువడబ్బు యివ్వగల్గుతున్నది.

ఎన్నాళ్లని హోటల్ భోజనం చెప్పండి. మంచిరోజు చూసి ఒక చిన్నయిల్లు తీసుకొని కాపురం పెట్టా. మా రాణిగారు దిగారు. ఆమె అందగత్తె—సుకుమారవతి—కష్టాలకు, నష్టాలకు సహించలేదామె—

మా జీవితాలు ఆనందంగా, స్వేచ్ఛగా, గడిపివేసే వాళ్లం. బియ్యం, బట్టలు, అద్దె, సిగరెట్లు, పువ్వులు, పిడకలు, నూనె కూరలు, ఒకటేమిటి? అన్ని కొనుక్కోనేసరికి, ఏమీ మిగిలేదికాదు.

అదీ గాకుండా మంచి వయస్సులో వున్న మేము—అడ్డు ఎవ్వరూ లేకపోవుటచే—జల్సాగా, ఉషార్‌గా వుండేవాళ్లం. సినీమాలు, టీపార్టీలు, డిన్నర్‌పార్టీలు' పుట్టిన రోజులు...గుండె గుభేలు మంటుందన్నివిషయాలు చెప్పితే—నేను మిత్రులదగ్గర కూడా అప్పు జేస్తూవుండే వాడ్ని—అందుకు ప్రతిఫలంగా గౌరవ మర్యాదలకు భంగం కాకుండా కాఫీహోటల్‌కు వెళ్లడమో, భరతనాట్యాలకు హాజరుకావడమో లేదా డ్రామాలకు పోవడమో జరిగేది. ఎంత ఖర్చు అవుతుందో ఆలోచించండి. చివరకు నాకు సంతోషం సన్నగిల్లింది. వినోదం వెనక్కి పోయేది .. ..

ఇంటిదగ్గర మా ఆవిడ—అమ్మో ఆమెను నేనే కవినైతే బాగా వర్ణించే వాడ్ని—ఏమాత్రం చిక్కుమొహం పెట్టినా నా ప్రాణం చివుక్కుమనేది. ఆమె ఏ బాధ పడిపోతుందో యని భావించే వాణ్ణి. ఆ ఆనందానికి నోచుకోనడం ఎంత మంది? యని ప్రశ్నించుకొనే వాళ్లం.

అప్పుల భారమెక్కువై పోయింది. అన్నం సహించేది కాదు. అడుగు ముందుకు పడేదికాదు. స్నోలు, పౌడర్లు, తగ్గించాం. సినీమాలు మానివేశాం. కాఫీహోటల్‌కు నమస్కారం చేశాం. ఇందుకు ఎంతో బాధగా వుండేది. ముందు సుఖంగా కాలంగడపి ఇప్పుడు యిన్ని బాధలు పడడం.. పూలు అమ్మినచోటే కట్టెలు అమ్మవలసి వచ్చినట్లుగా—ఎంత దర్జాగా, గౌరవంగా, వుండవలసి వచ్చింది. ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింది. సెలవుపెట్టా ఆఫీసుకు...

మామగారు వచ్చి మండిపడి పోయారు. "ఆడంబరానికి పోతే.. ఎలావుంటుంది. తాహతునుపట్టి బ్రతకాలి .. అందులోనూ యిద్దరికిద్దరే. నీవు చూస్తే ఇంటర్ తగలేశావ్, ఆమెచూస్తే స్కూల్‌ఫైనల్ చదివింది ..ఈ చదువుల ఫలితం యిది. ఇన్ని బాకీలు ఏలా తీర్చుదామనుకొన్నారు. ఇంక కొంచెం ఆలస్యం అయితే బాకీదార్లు—నీ స్నేహితులే అయినా—అల్లరి చేయకుండా—తొందర పడకుండా వుంటారా? లోకం రీతి కాదని ఇప్పటికైనా తెలుసుకోండి" అని హితోపదేశం చేశారు. బాకీలు తీర్చి బందరు వెళ్లిపో

## ఆడంబరానికి పోతే

తయారు పనివుంది. మరునాడు ఆంధ్రప్రభలో .." నిరాడంబర జీవితాన్ని గడపండి "—బాబూ రాజేంద్రప్రసాద్ ఉద్బోధయనే శీర్షిక నన్ను కళ్లు తెరిపించింది.

మరొక పేజీలో ..ఇండియా ప్రభుత్వ బడ్జెట్టు—కలిమి గలవారికి మరికొంత కలిమి—లేమి గలవారికి మరికొంత లేమి—మధ్యతరగతి కుటుంబం గలవారికి మట్టే . యన్న పరమ సత్యాక్షరాలు నన్ను ఆలోచనలోనికి దింపివేశాయ్. ఎంతకాలమో మా యీ ఉద్యోగ ఉచ్చస్థితి! మా ఆవిడ కేకవేస్తోంది .." ఏమండోయ్ . కాఫీ సిద్ధమయింది .." " ఆడంబరానికి పోతే " . అంటూ లేచా.

★


ప్రఖ్యాతిగాంచిన ప్రశస్తమైన

**మెహతావారి**

**విశేష ఔషధములు**

1. సుందరి ఎలిగ్జిర్ :—సమస్త ఋతు దోషములను పోగొట్టును, గర్భాశయరోగ అనుపమ నివారిణి.
2. ఫాస్ఫరస్ ఆయిల్ :—బాధ నివారణకు సాటిలేని తైలము.
3. మస్తానాపిల్సు :—సాధారణబలహీనత, కీళ్లనొప్పులు జ్వరములన్నిటికి అమోఘముగా పనిచేయును.
4. ద్రాక్షసవము :—(బంగారము, మకరధ్వజము కలిసినది) రక్తమును శుద్ధిపరచునటువంటి, అజీర్ణము రూపుమాపునటువంటి బలవర్ధకౌషధము.

కెమిస్టులందరివద్ద దొరకును.

తయారు చేయువారు :

**K. S. MEHTA & CO.**

*250, China Bazar, Madras.*



బిడ్డల లివరు అండు స్ప్లీను వ్యాధులకు

పాత్రుడుగారి **బాలసంజీవిని**

డాక్టరు పిల్లా పాపయ్యపాత్రుడుగారి " బాలసంజీవిని " నిజముగ అమోఘమైనది. బిడ్డలకు సంభవించు లివరు అండు స్ప్లీను వ్యాధులలో ప్రథమ దశయందుగాని, కాంప్లికేటెడ్ స్థితియందుగాని తప్పకుండ గుణమిచ్చును. నా వైద్యవృత్తియందును నా స్నేహితులలోను, బంధుకోటిలోను అనేకులు ఉపయోగించుటవల్లను "బాలసంజీవిని" యొక్క గుణాతిశయములు పరీక్షించుటకు అవకాశమేర్పడినది. బజారులోగల యితర లివరు ఔషధములుగూడ యిదివరలో వాడి చూచితినిగాని " బాలసంజీవిని " వాడిన పిమ్మట పైవాటినెల్ల విసర్జించి దీనినే హెచ్చుగ వాడుచున్నాను. అమోఘముగ నిట్టి మహదౌషధమును ప్రజోపయోగమునకు వినియోగించుచున్నందుకు పిల్లావారి వంశము స్తుతిపాత్రమైనది.

డాక్టర్ ఎన్. రామనాధన్‌గారు, L M P కావేరిపాకం.

వివరములకు :

డాక్టరు పిల్లా పాపయ్య పాత్రుడు & బ్రదర్సు,

నెం. 11, దక్షిణమాడావీధి, మైలాపూరు, మద్రాసు 4.

| కుంభకోణం బ్రాంచి : | తిరుచినాపల్లి బ్రాంచి : |
|---|---|
| నెం 7, సారంగపాణి కోవిల్, | నెం 15, పుగళై పిళ్లై వీధి, |
| తూర్పువీధి. | తెప్పకొలం. |

అన్ని మందుల షాపులలోను దొరకును.